PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శనివారం 14-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 192 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



## లోక్‌సభను తాకిన గ్యాస్ సెగలు

- రష్యా నుంచిచమురుకు అమెరికా ఆమోదమేంటని నిలదీసిన విపక్షం - దేశ సార్వభౌధికారాన్ని అగ్రరాజ్యం చేతిలో పెడతారా? - ఎప్స్టీన్ ఫైల్స్ను ప్రస్తావించిన రాహుల్ గాంధీ - రాహుల్ వ్యాఖ్యలు సభా మర్యాదలకు విరుద్ధంగా ఉన్నాయన్న కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి

## ఇరాన్ ప్రభుత్వం కూలిపోయే ముప్పు లేదు



అమెరికా నిఘా సంచలన నివేదిక్న సుప్రీం లీడర్ దాడుల్లో మరణించడంతో ప్రభుత్వం కూలిపోతుందన్న అమెరికా ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవాలని ఇరానియన్లకు పిలుపు్న మత నాయకత్వ వ్యవస్థ బలంగా ఉందన్న గూఢచారి నివేదిక అంచనాలు తల్లకిందులు కావటంతో ట్రంప్ మల్లగుల్లాలు

### ప్రధాన జిల్లా కేంద్రాల చుట్టూ

# రింగు రోడ్లు

- భారీ వాహనాలను అనుమతించకూడదు ప్రణాళికలను రూపొందించాలి
- సీఎం రేవంత్రెడ్డి కీలక ఆదేశాలు



ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటి చుట్టూ రింగు రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రాల్లోకి భారీ వాహనాలు వెళ్లకుండా చూడటంతో పాటు సరకు రవాణా వాహనాలు వేగంగా వెళ్లేందుకు రింగు రోడ్లు ఉపయోగపడతాయని సీఎం అన్నారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆర్ అండ్ బీ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే ఆయా జిల్లా కేంద్రాలకు సమీపంలో రోడ్లు ఉంటే వాటిని అనుసంధానించి రింగ్ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు.

## అప్రమత్తంగా ఉండాలని

# దేశ ప్రజలకు ప్రధాని మోడీ సూచన..!

- పరిస్థితిని భయాందోళనకు గురిచేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై నిఘా
- ప్రస్తుత స్థితి ప్రజల ముందు ఉంచాలని ప్రధాని మోడీ మంత్రులకు ఆదేశాలు



ఇరాన్లో జరుగుతున్న యుద్ధం మధ్య దేశంలోని చాలా ప్రాంతాలలో గ్యాస్ కొరత పెరుగుతోంది. సిలిండర్ల కోసం పొడవైన లైన్లు కలకలం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుత పరిస్థితిని భయాందోళనకు గురిచేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై నిఘా ఉంచాలని ప్రధాని మోదీ తన మంత్రులను ఆదేశించారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి భారతదేశం సన్నాహాలు బలంగా ఉన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## నష్టాల్లో స్టాక్

# మార్కెట్లు




- అంతర్జాతీయ చమురు ధరల ఒడిదొడుకులతో మార్కెట్లకు భారీగా నష్టాలు
- సెన్సెక్స్ 829 పాయింట్లు, నిఫ్టీ 227 పాయింట్లు నష్టం
- తీవ్రంగా నష్టపోయిన ఆటో, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ రంగాల షేర్ల
- ఇంధన భద్రతపై ఇరాన్తో చర్చలు జరిపిన భారత విదేశాంగ మంత్రి

# కమర్షియల్ సిలిండర్ల కొరత ఉంది



తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు.

## విద్యాసంస్థలు - పరిశ్రమల అనుసంధానం అవసరం

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య



విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య అనుసంధానం బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్యసభలో కృష్ణయ్య ప్రసంగించారు.

# బీఆర్ఎస్ పార్టీకి సుప్రీం కోర్టులో షాక్..

- పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ గడ్డం ప్రసాద్ తీర్పు




ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీకి సుప్రీం కోర్టులో షాక్ తగిలింది. దీంట్లో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం విచారణను ముగిస్తున్నట్లుగా పేర్కొంది. క్రితంసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బీ ఫాంపై నెగ్గిన పదిమంది ఎమ్మెల్యేలు ఆ తరువాత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారని పేర్కొంటూ వారిపై అనర్హత వేటు వేయాలని మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర రెడ్డి వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. స్పీకర్ కు కూడా ఫిర్యాదులు చేశారు. కాగా, ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఆదేశాలు జారీ చేసింది.

# బడ్జెట్పై కసరత్తు ముమ్మరం

- అత్యాధునిక సాంకేతికతతో నేరాల నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలనపై చర్చ
- ప్రజా భద్రతకు సంబంధించి కీలక అంశాలపై ఆరా
- హోం, ఐటీ శాఖలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష



అసెంబ్లీ సమావేశాలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం బడ్జెట్పై కసరత్తును ముమ్మరం చేస్తోంది. శాఖల వారిగా ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రీ-బడ్జెట్ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రాష్ట్ర సచివాలయంలో హోం మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో ప్రీ-బడ్జెట్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అత్యాధునిక సాంకేతికతతో నేరాల నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలన మరియు ప్రజా భద్రతకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. శాంతిభద్రతల పరిరక్షణకు బడ్జెట్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తూ, పోలీసు యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్చలు జరిగినట్లు భట్టి వెల్లడించారు.

# సంపాదకీయం

## ఒక ముగింపు, మరో ఆరంభం!

'రాజ్యాంగ విలువలను విశ్వసించే వాజపేయి నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీతో నేను పొత్తు పెట్టుకున్నాను. లౌకికవాద నేతగా, ఓట్లు కైవసం చేసుకునేందుకై హిందువులు--ముస్లింల మధ్య విభేదాలు, వైషమ్యాలు సృష్టించేందుకు ప్రయత్నించే నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీతో కలవలేను'... ఇవి, 2013 జూన్‌లో బీజేపీతో తెగతెంపులు చేసుకున్న సందర్భంలో నితీశ్‌కుమార్ ఉద్ఘాటనలు.'నా రాజకీయ జీవితం మొదలయినప్పుడు బిహార్ శాసన వ్యవస్థ ఉభయ సభలలోను, పార్లమెంటు ఉభయ సభలలోను సభ్యుడుగా కావాలని ప్రగాఢంగా కోరుకునేవాణ్ణి'... ఇవి, 2026 మార్చిలో రాజ్యసభకు పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నానని ప్రకటించిన సందర్భంలో నితీశ్ చెప్పిన మాటలు!

భారత రాజకీయాలలో పదమూడు సంవత్సరాలు ఒక సుదీర్ఘకాలం. ఒక దశాబ్దం క్రితం మోదీకి దీటైన ప్రత్యర్థిగా ప్రఖ్యాతుడై ఆ తరువాత క్రమంగా ఆ స్థానం నుంచి దిగజారుతూ చివరకు ఇప్పుడు మార్గదర్శక్ మండల్ వంటి 'వృద్ధాశ్రమం'లోకి నెట్టివేతకు గురవుతోన్న నేత నితీశ్‌కుమార్. కాలం నిర్దయగా తెచ్చిన ఈ మార్పు మోదీ కేంద్రిత రాజకీయ విశ్వంలో అసహజమైనదేమీ కాదు.

నితీశ్‌కుమార్ విద్యాధిక రాజకీయవేత్త. ఇంజనీరింగ్ పట్టభద్రుడైన ఆయన 2005లో బిహార్ ముఖ్యమంత్రిగా రెండోసారి పదవీ ప్రమాణం చేశారు. బిహార్‌ను ఆ రోజుల్లో భారతదేశ రాజకీయ భ్రష్టత్వానికి చిహ్నంగా పరిగణించేవారు. ఎన్నో ప్రతికూలతలను అధిగమిస్తూ రెండు దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగిన నితీశ్, ఆ రాష్ట్ర రాజకీయాలను పునరావిష్కరించారు. అంతకంటే ముఖ్యంగా అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకై ఆయన తనను తాను అనేకసార్లు ప్రభావవంతంగా పునరావిష్కరించుకున్నారు! సమకాలీన భారతదేశంలో నితీశ్‌కుమార్ వలే తరచూ భిన్న పార్టీలతో జట్టు కడుతూ అధికారాన్ని నిలబెట్టుకున్న రాజకీయవేత్త మరొకరు లేరు. ఉన్నా, వారి సంఖ్య చాలా తక్కువ అని నిస్సంకోచంగా చెప్పవచ్చు. ఆయన రాజకీయ కసరత్తులు అపూర్వమైనవి. నితీశ్ తాజా రాజకీయ ప్రస్థానం ఆ అసాధారణ రాజకీయాలకు అంతిమంగా స్వస్తి వాక్యం పలికింది.ఇప్పుడు నితీశ్ పాట్నా అధికార నడవాలకు చాలా దూరంగా ఢిల్లీలోని పార్లమెంటుకు వెళ్లనున్నారు. రెండు దశాబ్దాల పాటు బిహార్ రాజకీయాలను నిర్దేశించిన ఘటనా ఘటన సమర్థుడు నితీశ్‌కుమార్. అయినా ఇప్పుడు ఆయన పాట్నాను వీడి న్యూఢిల్లీకి వెళ్లిపోక తప్పడం లేదు. బిహార్ నుంచి ఆయన నిష్క్రమణ లోగుట్టు ఏమైనప్పటికీ పాలక కూటమిలో అధికార సమతుల్యత నిర్ణయాత్మకంగా మారిపోయింది. మోదీ హయాంలో మాత్రమే ఇటువంటి మార్పులుచోటు చేసుకోవడం పరిపాటి.బిహార్‌లో అధికారాన్ని సంపూర్ణంగా స్వాధీనం చేసుకోవడమనేది భారతీయ జనతా పార్టీకి చాలా కాలంగా సాధించలేని లక్ష్యంగా ఉండిపోయింది. జాతీయ స్థాయిలో అధికారాన్ని వరుసగా గెలుచుకుంటున్నప్పటికీ బిహార్‌లో మాత్రం అధికార కైవసం ఒక అసంపూర్ణ లక్ష్య సాధనగా మిగిలిపోయింది. రాజకీయాలు 'మండలీకరణ' అయిన నేపథ్యంలో అగ్రకులాల పార్టీ అనే ముద్ర నుంచి బీజేపీ బయటపడలేకపోవడం వల్లే బిహార్‌లో బీజేపీకి అధికారం దక్కడం అసాధ్యమైపోయింది. వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధికి ముఖ్యమంత్రిగా నితీశ్ ఇతోధిక కృషి చేశారు. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ బిహార్‌లో నిలదొక్కుకునేందుకూ బాగా తోడ్పడ్డారు. సుపరిపాలనను అందించడం ద్వారా తన పార్టీ సామాజిక పునాదులను పటిష్ఠ పరచుకోవడంలో సఫలమయ్యారు. ఒక ప్రాంతీయ నాయకుడిగా ఆయనకు లభించిన ప్రజాదరణ, గౌరవ ప్రతిపత్తులు బిహార్‌లో బీజేపీ ఎదుగుదలను ఒక విధంగా కట్టడి చేశాయని చెప్పవచ్చు.

అయితే రోజులన్నీ నితీశ్‌కు అనుకూలంగా లేవు. అసెంబ్లీ లేదా లోక్‌సభకు ఎన్నికలు జరిగిన ప్రతిసారీ బిహార్‌లో బీజేపీకి లభించిన ఓట్ల, సీట్ల సంఖ్య పెరుగుదల విస్మరించలేని రాజకీయ వాస్తవంగా స్థిరపడింది. ఒకప్పుడు నితీశకుమార్ నాయకత్వంలోని జనతాదళ్ (యునైటెడ్)కు జూనియర్ భాగస్వామిగా ఉన్న బీజేపీ క్రమంగా ఎన్డీఏలో ఒక శక్తిమంతమైన పార్టీగా ప్రభవించింది. 2020 శాసనసభా ఎన్నికలలో జనతాదళ్(యు) కంటే ఎక్కువ సీట్లు బీజేపీ గెలుచుకున్నది. ఈ విజయం బిహార్‌లో ఆ పార్టీకి ఒక మేలు మలుపు. నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగారు.

బిహార్‌లో తమ పార్టీ సొంత కాళ్లపై నిలబడి అధికారాన్ని స్వాధీనం చేసుకోవాలనేది బీజేపీ జాతీయ నాయకత్వ దీర్ఘకాలిక లక్ష్యం. కనుకనే జనతాదళ్ (యు) కంటే తమకు ఎక్కువ సీట్లు లభించినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించడం రాజకీయంగా తమకు శ్రేయస్కరం కాదని బీజేపీ నాయకత్వం గుర్తించింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలలో ఆయనకు అపారమైన పలుకుబడి ఉన్నది.

ఇప్పుడు నితీశ్‌ను గౌరవప్రదంగా రాజ్యసభకు పంపించడం ద్వారా బీజేపీ ఏకకాలంలో రెండు లక్ష్యాలను సాధించింది. బిహార్ అధికార వ్యవస్థల్లో తన సంపూర్ణ ప్రాబల్యాన్ని నెలకొల్పుకోవడంలో సఫలమయింది. ప్రత్యక్ష ఘర్షణ, ఆకస్మిక విచ్ఛిన్నం తదితర గజిబిజి రాజకీయ పరిస్థితులు తలెత్తవలసిన అవసరం లేకుండానే తన ప్రాబల్యాన్ని సంపూర్ణంగా నెలకొల్పుకోగలిగింది. బిహార్‌లో బీజేపీ చాణక్యాన్ని ఒక మృదువైన రాజకీయ తిరుగుబాటుగా అభివర్ణించవచ్చు.భారత రాజకీయాలలో ఇటువంటి ఎత్తుగడలు కొత్తవేమీ కావు. వ్యూహాత్మక ఉపయుక్తతను కోల్పోయిన నాయకులు గౌరవప్రదంగా క్రియాశీల రాజకీయాల నుంచి నిష్క్రమించేందుకు అవకాశాలను కల్పించడం ఒక సంప్రదాయంగా వస్తోంది. గవర్నర్లుగా లేదా పార్లమెంటరీ పదవులలో నియమితులు కావడం జరుగుతోంది. బిహార్ ముఖ్యమంత్రి పదవి నుంచి నితీశ్ గౌరవప్రద నిష్క్రమణకు ఒక విస్తృత ప్రాధాన్యమున్నది. దేశ రాజకీయాలలో అగ్రనాయక ద్వయంగా వెలుగొందుతోన్న నరేంద్ర మోదీ-- అమిత్ షాల రాజకీయ కార్యాచరణ శైలిని ఆ ఉదంతం పూర్తిగా ప్రతిబింబించింది.

మోదీ--షాల శక్తిమంతమైన నాయకత్వం ఆలంబనతో బీజేపీ ఒక కేంద్రీకృత ఎన్నికల యంత్రాంగంగా పని చేస్తోంది. విజయాలే లక్ష్యంగా ఎన్నికలలో పొత్తులకు ప్రాంతీయ పార్టీలను ఆహ్వానిస్తున్నారు. కొన్ని సందర్భాలలో అటువంటి పొత్తులు తప్పనిసరి కూడా. అయితే పొత్తు పెట్టుకున్న ప్రాంతీయ పార్టీలను శాశ్వత భాగస్వామ్య పక్షాలుగా బీజేపీ పరిగణించడం లేదు. ఆ పొత్తుల చరిత్ర ఒకే రీతిలో ఉంటోంది. తొలుత ఒక కూటమిలో భాగస్వాములవుతారు. ఆ తరువాత కూటమిలోని పెద్ద పార్టీ సంస్థాగతంగా విస్తరిస్తుంది. అంతిమంగా భాగస్వామ్య పక్షాల మధ్య అధికార సమతుల్యత మారుతుంది. ఫలితంగా పొత్తు పెట్టుకున్న భాగస్వామ్య పక్షాన్ని పక్కకు నెట్టివేస్తారు. అసోంలో ఏజీపీతోను, మహారాష్ట్రలో శివసేనతోను, గోవాలో ఎమ్‌జీపీతోను బీజేపీ పొత్తుల చరిత్ర పూర్తిగా ప్రస్తావిత ఘటనల క్రమాన్ని ప్రతిబింబిస్తుందనడం సత్యదూరం కాదు. ప్రాబల్య ప్రాభవాలను కోల్పోయిన ప్రాంతీయ పార్టీల స్థానంలో బీజేపీ బలపడి సుస్థిరమవడమే ఎల్లెడలా జరిగింది.ఒక విస్తృత ప్రశ్నను కూడా మనం తరచి చూడవలసిన అవసరమున్నది: బిహార్ అధికార రంగం నుంచి నితీశ్ నిష్క్రమించిన తీరు తెన్నులు జాతీయ పాలక కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలకు ఎటువంటి సందేశాన్ని పంపుతున్నాయి? శక్తిమంతమైన ప్రాంతీయ రాజకీయ శక్తుల ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ, త్వరలో ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడులో అన్నాడీఎంకే --తో పాటు వ్యూహాత్మకంగా కీలకమైన వివిధ చిన్న పార్టీలు నేటి ఎన్డీఏలో భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయి.

# ప్రధాన జిల్లా కేంద్రాల చుట్టూ రింగు రోడ్లు

ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటి చుట్టూ రింగు రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రాల్లోకి భారీ వాహనాలు వెళ్లకుండా చూడటంతో పాటు సరకు రవాణా వాహనాలు వేగంగా వెళ్లేందుకు రింగు రోడ్లు ఉపయోగపడతాయని సీఎం అన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆర్ అండ్ బీ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే ఆయా జిల్లా కేంద్రాలకు సమీపంలో రోడ్లు ఉంటే వాటిని అనుసంధానించి రింగ్ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా జిల్లా కేంద్రాల నుంచి రింగు రోడ్లకు అనుసంధానించేలా రేడియల్ రోడ్లు నిర్మించాలని సీఎం తెలిపారు. జాతీయ రహదారులకు రింగు రోడ్లను అనుసంధానించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్-విజయవాడ ఎక్స్ప్రెస్ వే నుంచి నాగార్జున సాగర్ చేరేందుకు గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఆర్వోబీలు, ఆర్ యూబీల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, అవసరమైన నూతన ఆర్వోబీలు, ఆర్ యూబీల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బోధనాసుపత్రులు, ఇతర పెద్దాసుపత్రుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.ఇక ఎలక్ట్రిక్ వాహనాలపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశార. ఇక నుంచి ప్రభుత్వంలోని ఏ శాఖైనా తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ వాహనాలనే కొనుగోలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలో ప్రభుత్వ శాఖల పరిధిలో అద్దెలకు తీసుకునే వాహనాలు సైతం ఈవీలే ఉండాలని సీఎం తెలిపారు. రవాణా శాఖలోని మాన్యువల్ పద్ధతులకు స్వస్తి చెప్పాలని.. మొత్తం ఆన్లైన్లోనే కార్యకలాపాలు కొనసాగించాలని సీఎం ఆదేశించారు. ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదని, వెంటనే సొంత భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచాలని... ఇందుకు షార్ట్ ఫిల్ము ప్రదర్శించాలని సీఎం సూచించారు. శంషాబాద్ సమీపంలో హైస్పీడ్ రైలు కారిడార్ ప్రారంభమయ్యే ప్రాంతంలో అధునాతన బస్ టెర్మినల్ కు స్థలం కేటాయిస్తామని.. అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్ అండ్ బీ ఈఎన్సీ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ నిర్ణయమే ఫైనల్

ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీకి సుప్రీం కోర్టులో షాక్ తగిలింది. దీంట్లో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం విచారణను ముగిస్తున్నట్టుగా పేర్కొంది. క్రితంసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బీ ఫాంపై నెగ్గిన పదిమంది ఎమ్మెల్యేలు ఆ తరువాత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారని పేర్కొంటూ వారిపై అనర్హత వేటు వేయాలని మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర రెడ్డి వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. స్పీకర్ కు కూడా ఫిర్యాదులు చేశారు. కాగా, ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఆదేశాలు జారీ చేసింది. పది మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఈ క్రమంలో విచారణ ముగించిన స్పీకర్ మొత్తం పది మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇచ్చారు. వాళ్లు పార్టీ మారారనటానికి ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు. కాగా, బీఆర్ఎస్ నాయకులు దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ లతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా స్పీకర్ తరపున వాదనలు వినిపించిన అభిషేక్ సింఘ్వీ ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై ఇప్పటికే విచారణ ముగిసినట్టు చెప్పారు. ఇక విచారణ జరపాల్సిన అవసరం లేదు. దీంట్లో వెల్లడైన వివరాల ఆధారంగా స్పీకర్ తగు నిర్ణయం కూడా తీసుకున్నారని చెప్పారు.పిటిషన్లను స్పీకర్ కార్యాలయం పరిష్కరించిందన్నారు. ఈ వాదనలతో సుప్రీం కోర్టు ఏకీభవించిందవి. స్పీకర్ ఈ అంశంలో ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఇక విచారణ జరపాల్సిన అవసరం లేదని అభిప్రాయ పడింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేల ఫిరాయింపులకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై విచారణ ముగిసినట్టేనని పేర్కొంది. స్పీకర్ తన తీర్పును రెండు రోజుల్లో అధికారికంగా వెలువరించి ప్రతులను ఫిర్యాదుదారులకు అంద చేయాలని సూచించింది.

# విద్యాసంస్థలు - పరిశ్రమలు అనుసంధానం అవసరం..

విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య అనుసంధానం బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్యసభలో కృష్ణయ్య ప్రసంగించారు. ప్రస్తుతం విద్యా సంస్థలు మరియు పరిశ్రమలు తమ తమ స్వంత లక్ష్యాలు, ప్రయోజనాల దిశగా వేర్వేరు మార్గాల్లో ముందుకు సాగుతున్నప్పటికీ, పరస్పర సహకారం ద్వారా ఇరు వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని వారు పేర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వాలు కూడా చాలా కాలం క్రితమే పరిశ్రమలు--విద్యాసంస్థల సహకారం అవసరాన్ని గుర్తించాయి. ముఖ్యంగా విశ్వవిద్యాలయాలకు రాష్ట్ర నిధులు తగ్గుతున్న ఈ కాలంలో, పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా వనరులను సమర్థంగా వినియోగించుకోవడం మరియు స్వావలంబన సాధించడం అత్యంత అవసరమైంది. అయితే పరిశ్రమల లాభాపేక్ష, గోప్యత వంటి అంశాలు కొన్నిసార్లు ఈ సహకారానికి అడ్డంకిగా మారుతున్నాయి. పరిశ్రమలు తమ ప్రాజెక్టులకు సంబంధించిన పరిశోధనలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా విశ్వవిద్యాలయాల పరిశోధన సామర్థ్యాలను పెంచవచ్చు. విశ్వవిద్యాలయాల వద్ద ఉన్న మానవ వనరులు మరియు పరిశ్రమల ఆర్థిక మద్దతు కలిసి పనిచేస్తే నూతన సాంకేతిక ఆవిష్కరణలకు దారి తీస్తాయి. ఉదాహరణకు, ఏరోస్పేస్ పరిశోధన కోసం కొన్ని అంతర్జాతీయ సంస్థలు విశ్వవిద్యాలయాలకు అందించిన నిధులు విమానయాన సాంకేతిక రంగంలో గణనీయమైన పురోగతికి దోహదపడ్డాయి. అదే సమయంలో విద్యాసంస్థలు కూడా పరిశ్రమలకు అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలను కలిగించే విధంగా పాఠ్యాంశాలను రూపొందించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా స్థానిక పరిశ్రమల అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా కోర్సులు రూపొందిస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విశ్వవిద్యాలయాల నుండి పట్టభద్రులయ్యే విద్యార్థుల్లో చాలా మంది పరిశ్రమల వైపు వెళ్లే నేపథ్యంలో పరిశ్రమలకు అనుకూలమైన నైపుణ్యాలు వారికి అందించడం అత్యంత కీలకం. విద్యాసంస్థలు--పరిశ్రమల భాగస్వామ్యం సాంకేతిక అభివృద్ధికి, వాస్తవ ప్రపంచ సమస్యలకు పరిష్కారాల కోసం మరియు ఆర్థిక విలువ సృష్టించడానికి గొప్ప అవకాశాలను కల్పిస్తుంది. సరైన విధానాలు, పరస్పర గౌరవంతో ఇరు వర్గాలు కలిసి పనిచేస్తే అసాధారణ ఫలితాలు సాధ్యమవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య పెరుగుతున్న ఈ పరస్పర సహకారం భవిష్యత్ అభివృద్ధి మరియు పురోగతికి కీలకంగా మారనుంది అని కృష్ణయ్య పేర్కొన్నారు.

# ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మెడికవర్ ఆసుపత్రి ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ దేశంలో ప్రముఖ హెల్త్ కేర్ కేంద్రంగా జ అభివృద్ధి చెందుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్ లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో నూతనంగా ప్రారంభించిన మెడికవర్ ఆసుపత్రిని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక వైద్య సాంకేతికతతో కూడిన ఆసుపత్రుల స్థాపన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ ప్రారంభంతో భారత్ లో మెడికవర్ ఆసుపత్రుల సంఖ్య 25కు చేరింది. ఈ నూతన ఆసుపత్రి దేశంలోనే అత్యంత ఎత్తైన ఆసుపత్రి భవనాలలో ఒకటిగా నిర్మించబడింది. అత్యాధునిక సదుపాయాలు, ఆధునిక వైద్య సాంకేతికతతో రూపొందించిన ఈ ఆసుపత్రిలో 550 పడకల సామర్థ్యం ఉంది. పలు ప్రత్యేక వైద్య విభాగాలలో సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఇది సిద్ధంగా ఉంది. ఈ ఆసుపత్రిలో ముఖ్యంగా 5 సెకన్లలో గుండె స్కాన్ పూర్తి చేసే అత్యాధునిక హార్ట్ స్కానింగ్ సాంకేతికతను తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా ప్రవేశపెట్టారు. అదేవిధంగా 640-స్లైస్ సీటీ స్కాన్ సాంకేతికతను ఏర్పాటు చేసి మరింత స్పష్టమైన చిత్రీకరణతో వేగవంతమైన మరియు ఖచ్చితమైన నిర్ధారణకు అవకాశం కల్పించారు.

ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మెడికవర్ ఆసుపత్రుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మెడికవర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జీ. అనిల్ కృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎ. శరత్ రెడ్డి, పి. హరికృష్ణ, డైరెక్టర్ ఏ ఆర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మరియు సమగ్ర వైద్య విధానాలతో ఈ ఆసుపత్రి రోగులకు వేగవంతమైన సమర్థవంతమైన చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

# బడ్జెట్పై కసరత్తు ముమ్మరం

శాంతిభద్రతల పరిరక్షణకు బడ్జెట్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తూ, పోలీసు యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్చలు జరిగినట్లు భట్టి వెల్లడించారు. ఈ సమావేశంలో హోం శాఖ కార్యదర్శి సి.వి. ఆనంద్, ఏడీజీ శిఖా గోయల్, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, హైదరాబాద్ సీపీ సజ్జనార్, సైబరాబాద్ సీపీ రమేష్, మల్కాజ్ గిరి సీపీ అవినాష్ మహంతి, ఫ్యూచర్ సిటీ సీపీ సుధీర్ బాబు, ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్, నార్కోటిక్ చీఫ్ సందీప్ శాండిల్య తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఐటీ శాఖతోనూ.. హోంశాఖ సమీక్షా అనంతరం మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖల ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా సమావేశం నిర్వహించారు. సంబంధింత శాఖలకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఐటీ స్పెషల్ సెక్రటరీ భవేష్ మిశ్రా, టీజీఐఐసి ఎండి శశాంక్, ఇండస్ట్రీస్ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి పాల్గొన్నారు.

# రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు

**- 34 కేంద్రాల్లో ఏర్పాట్లు**
**- పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి**
**- హాజరుకానున్న విద్యార్థుల సంఖ్య 7,317**

మేకార్తి దినపత్రిక,మార్చి 13: రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఈ నెల 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.

**34 కేంద్రాల్లో పరీక్షలు..**

పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ,



జడ్పీ హైస్కూల్(బాయ్స్) గంభీరావుపేట్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్(బాలికల) గంభీరావుపేట్, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్(బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి(వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్ ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు. పర్యవేక్షణకు బృందాలు. పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెండెంట్లు 34, డిపార్ట్ మెంటల్ అధికారులు 34, సిట్టింగ్ స్క్వాడ్ 34, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు టీంలు, అడిషనల్ డిపార్టుమెంటు ఆఫీసర్స్, స్టేట్ లెవెల్ అబ్జర్వర్స్, కస్టోడియన్ అధికారులను నియమించారు.

ప్రశాంతంగా పరీక్షలు రాయాలి పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎలాంటి ఒత్తిడి లేకుండా.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షల మధ్య విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పరీక్షా సమయనికంటే ముందే చేరుకోవాలి గరిమ అగ్రవాల్, కలెక్టర్

# మద్యం సేవించి వాహనం నడిపిన 26 మందికి రూ.2,54,000/- జరిమానా.

**- ముగ్గురు వ్యక్తులకి ఒక్కొక్కరికి ఐదు (05) రోజుల జైలు శిక్ష**

మేకార్తి దినపత్రిక మార్చి 13 సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, తన సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 26 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 26 మంది వ్యక్తులకి కలిపి రూ.2,54,000/- జరిమానా విధిస్తూ ముగ్గురుకి 05 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని ఇద్దరికీ కలిపి రూ. 10,000/- జరిమాన విధించినారు జైలు శిక్ష విధించిన వ్యక్తి వివరాలు 1. కలకుంట్ల మహేష్ , వయసు 34 సం, వృత్తి. డ్రైవర్ , నివాసం ఇబ్రహీంనగర్ చిన్నకోడూరు మండలం ,సిద్ధిపేట జిల్లా .ఐదు (05) రోజులు జైలు. 2. దీపక్, వయసు. 25 సం. వృత్తి. డ్రైవర్, నివాసం బీదర్, కర్ణాటక రాష్ట్రం. రూ,10,500/- జరిమానా మరియు ఐదు రోజుల జైలు 3. ఫతులి కుమార్, వయసు. 28 సం. వృత్తి.డ్రైవర్ నివాసం బీహార్ రాష్ట్రం లిరూ. 10,000/- జరిమానా మరియు ఐదు రోజుల జైలు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం




జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుంది.

మేకార్తి దినపత్రిక 13. సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం..ఇచ్చిన మాట నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం. దుబ్బాక మున్సిపాలిటీ మల్లయ్య పల్లి ఒకటో వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పల్లపు కైలాసం రేణుక గార్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ



లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు..ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక. ఏ యం సి చైర్మన్ కొంగరి రవి,సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్,1 వార్డు ఇంచార్జి కీసరి శ్రీనివాస్ 14 వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్, మాజీ జ్ఖుఎం వైస్ చైర్మన్ కాల్వ నరేష్, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కడుదురి నరేందర్ రెడ్డి, ఐరెని సాయి తేజ గౌడ్, చెరుకూరి భూపతి, కోమటిరెడ్డి పద్మా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జామినేషన్ మెటీరియల్ అందజేత.

మేకార్తి దినపత్రిక మార్చి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో సాదం శ్రీరంగం జ్ఞాపకార్థం వారి కుమారులు సాదం మధుసూదన్ యాదవ్, సాధం చిన్న యాదవ్ పదవ తరగతి విద్యార్థిని ,విద్యార్థులకు ఎగ్జామినేషన్ మెటీరియల్ అందించినటువంటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి విధార్ధి, విద్యార్థినిలు ఎస్ఎస్సి పరీక్షల్లో ప్రతిభ చూపుతూ మన గ్రామానికి వన్నె తెచ్చే విధంగా పలితాలు ఉండాలని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మంచి మార్కులు వచ్చిన మొదటి , రెండవ ,మూడవ ర్యాంక్ ల వారికి ఆర్థిక బహుమతులు కూడా అందిస్తామని అన్నారు. ముఖ్యంగా జనగామ డివిజన్ లో మన గ్రామం నుండి మొదటి స్థానంలో వచ్చిన విద్యార్థికి ఇంటర్మీడియట్ చదువు కోసం ఆర్థిక సాయం అందిస్తామని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండ కృష్ణ రెడ్డి, సీనియర్ నాయకులు బాల్నే సుధాకర్, బత్తుల లక్ష్మీనారాయణ, కంసాని భాస్కర్ రెడ్డి, పత్తి నరేందర్, తాంద్ర ప్రవీణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు



చాంద్ర నర్సింగరావు,బనుక వీరస్వామి, మేడుదుల రాజు,ఎస్.కె పాషా ,ఉపాధ్యాయలు నీరజ ,పద్మజ, స్పందన ,శారదమ్మ, వజ్రయ్య, శ్రీనివాసులు, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ మధ్యకాలంలో యాక్సిడెంట్ అయి చికిత్స పొందుతున్న బండిగారి శివకృష్ణ ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# ఎస్.ఎఫ్.ఐ. టాలెంట్ టెస్ట్‌లో ఇండియా మిషన్ హై స్కూల్ విద్యార్థిని ప్రతిభ: ప్రథమ బహుమతి సాధించిన జీ. కీర్తన...



మేకార్తి దినపత్రిక మార్చి 13సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

స్థానిక ఎస్.ఎఫ్.ఐ. భువనగిరి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో భువనగిరిలోని ఇండియా మిషన్ హై స్కూల్ విద్యార్థిని అద్భుత ప్రతిభ కనబరిచింది. పదో తరగతి చదువుతున్న జీ. కీర్తన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.

?ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల కరస్పాండెంట్ రెవ. రెండ్. ఎస్. జూడ విద్యార్థిని కీర్తనను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు ఇటువంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల వారిలో దాగి ఉన్న సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. కీర్తన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని కీర్తనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక.



మేకార్తి దినపత్రిక మార్చి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రసులాబాద్ గ్రామంలో సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక " కార్యక్రమంలో భాగంగా 8వ రోజు గ్రామంలో శుక్రవారం రోజున ఫ్రైడే డ్రైడే నిర్వహించడం జరిగింది. గ్రామంలో సర్పంచ్ మాట్లాడుతూ అందరూ శుక్రవారం రోజు వారి వాటర్ ట్యాంకులను మరియు డ్రంలో మరియు నీటి తొట్టిలలో వాటర్ నిల్వంచకుండా శుభ్రం చేసి ఎండకు ఎండిన తర్వాత రోజు వాటర్ పట్టుకోవాలని తెలియజేయడం జరిగింది. దానివల్ల ఎటువంటి వ్యాధులు రాకుండా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డ్ సభ్యులు మల్లేశం బౌదుర్ పరశురాములు శ్రీకాంత్ లక్ష్మీ వెంకటేశం గ్రామస్తులు మహిళలు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# సాల్వపూర్ గ్రామంలా ఉచిత కంటి వైద్య శిబిరం

మేకార్తి దినపత్రిక మార్చి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సాల్వపూర్ గ్రామంలో ఆధ్య కంటి హాస్పటల్ చేర్యాల మరియు సిద్దిపేట కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్ సహకారంతో సాల్వపూర్ గ్రామ సర్పంచ్ మిద్దెల శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం




నిర్వహించడం జరిగింది.ఇట్టి వైద్య శిభిరానికి 43మంది హాజరు కాగా వారికి ఉచితంగా మందులు పంపిణి చేశారు. అందులో 14మందికి కంటి ఆపరేషన్ అవసరం అని గుర్తించిన వైద్యులు ఆపరేషన్ చేయుటకు 5మందిని హాస్పిటల్ కి తీసుకెళ్లారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి వారిని ఇంటి వద్దకు సురక్షితంగా చేర్చుతామనీ,అదేవిదంగ మిగతా వారికి దశల వారిగా ఆపరేషన్ చేయబడును అని తెలిపారు .ఇట్టి కంటి వైద్య శిభిరానికి సహకరించిన గ్రామ పెద్దలకు,ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ వాలీబాల్ జట్టు అసిస్టెంట్ కోచ్ గా ఎల్లారెడ్డిపేట వాసి

మేకార్తి దినపత్రిక మార్చి 13:



ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి కి చెందిన ముద్రకోల అఖిల జాతీయ స్థాయి మహిళా వాలీబాల్ జట్టు అసిస్టెంట్ కోచ్ గా ఎంపికయ్యారు. వేములవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె కనపరిచిన ప్రతిభకు ఈ గుర్తింపు లభించింది. ఒడిశాలోని భువనేశ్వర్ లో ఈనెల 14 నుంచి 20 వరకు జరిగే జాతీయ పోటీల్లో ఆమె పాల్గొననున్నారు. గ్రామీణ గ్రామీణ ప్రాంత యువతి జాతీయ స్థాయికి ఎంపికవడం పై హర్షం వ్యక్తం అవుతుంది

# గంజాయి,డ్రక్స్ పై ఈగల్ టీమ్ అవగాహన సదస్సు.

**- భద్రాద్రి వారధిగా తరలుతున్న గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి.**
**- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన సదస్సులు.**

మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో గల ప్రభుత్వ పాఠశాలలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా గంజాయి,డ్రాక్స్ పై అవగాహన



సదస్సును "స్టేట్ ఈగల్ టిమ్" వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రసంగించారు. అనంతరం ఈగల్ టీమ్ డీఎస్పీ శివన్ నాయుడు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యువతకు మత్తు పై అవగాహన కల్పించారు. ప్రధానంగా హైదరాబాద్ కు వస్తున్న గంజాయి పెద్ద మొత్తంలో భద్రాద్రి వారధి మీదుగా రకరకాల ఉపాయాలతో చెక్ పోస్టులు దాటి వస్తున్నాయి అని, సమాచారం తెలిసిన ప్రజా ప్రతినిధులు,యువత సమాచారం ఇస్తే లక్షల మంది జీవితాల భవిషత్ కు సహకారుకులు అవుతారు అని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు అని కోరారు. గంజాయి, డ్రక్స్ వంటి మత్తు పదార్థాల పై ప్రతిజ్ఞ చేసి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రసాద్, స్థానిక ఎస్ ఐ మేడ ప్రసాద్,గ్రామ ఉపసర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎదుసింహరాజు తో పాటు ఈగల్ టీం అధికారులు,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు,అబ్కారీ శాఖ సిబ్బంది,పోలీస్ శాఖ సిబ్బంది, పలువురు గ్రామ పెద్దలు, పాలకమండలి సభ్యులు, గ్రామ యువత, విద్యార్థినీ,విద్యార్థులు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**- ప్రజా ప్రతినిధుల అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని డిసిసి అధ్యక్షులు డ అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్



చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం రోజు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగినటువంటి ప్రజా ప్రతినిధుల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రతతో పాటు వాటి సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 28న భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా జరిగే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి.

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

మేకార్తి దినపత్రిక
తెలనగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, ఈ నెల మార్చి 28న (శనివారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం రాజేందర్ గురువారం ఒక ప్రకటన లో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కక్షిదారులు తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు.లి రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు చెక్ బౌన్స్ కేసులు (ఎన్ ఐ యాక్ట్ కేసెస్ ) బ్యాంకు రికవరీ కేసులు మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు ( ఎం వి ఓ పి ) వివాహ బంధానికి సంబంధించిన కేసులు లి ఆస్తి పంపకాల వివాదాలు, అద్దె వివాదాలు మరియు ఇతర సివిల్ కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఇ - చలాన్ కేసులు సైబర్ క్రైమ్



కేసులులి చిన్న చిన్న దొంగతనం కేసులు టెలిఫోన్ కేసులు మనోవర్తి కేసులు కొట్టుకున్న కేసులు మొదలైన కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే పని లేకుండా తక్షణమే తుది తీర్పు లభిస్తుందని తెలిపారు. ఇక్కడ గెలుపోటములు ఉండవని, ఇరుపక్షాల అంగీకారంతోనే నిర్ణయం జరుగుతుందని అన్నారు. దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని తెలిపారు.జిల్లాలోని కక్షిదారులు, ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా లేదా నేరుగా సంబంధిత కోర్టులలో సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాలని మరియు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను, ఖర్చును తగ్గించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోరారు.

# నల్లమల అడవుల్లో కనువిందు చేస్తున్న రాయల్ బెంగాల్ టైగర్

**- పులిని సమీపంలో చూడడంతో పులకించిపోయిన పర్యాటకులు**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం నల్లమల అటవీ ప్రాంతంలో ఈ మధ్యకాలంలో పులుల రక్షిత అభయారణ్యం పర్యటకులకు రాయల్ బెంగాల్ టైగర్ కనిపించి మరుపురాని అనుభూతిని అందించింది. సఫారీ వాహనంలో వెళ్తున్న పర్యాటకులకు గుండం అటవీ మార్గంలో బెంగాల్ టైగర్ దర్శనమిచ్చింది. వాహనానికి ఎదురుగా పులి రావడానికి గమనించిన డ్రైవరు వాహనాన్ని నిలిపి పర్యాటకులకు చూపించారు. బెంగాల్ టైగర్ ను సమీపంలో చూడడంతో పర్యటకులు పులకించిపోయారు.

# గ్రామాల,పట్టణాల అభివృద్దే దేశ అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**
**- గ్రామాల పట్టణాల అభివృద్ధి దేశ అభివృద్ధిని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.**







మేకార్తి దినపత్రిక
గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెండవ సెషన్ లో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు ,సర్పంచులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. గ్రామాల పట్టణాల అభివృద్ధి దేశ అభివృద్ధిని, వాటి అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు నిరంతరం పని చేయాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడుతూ.. గ్రామాలు పచ్చదరంగా మారాలన్నారు. మొక్కల పెంపకం ,ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. వైద్యాధికారి శ్రీరామ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలను సమన్వయం చేసుకొని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డి సి హెచ్ శివ దయాల్ మాట్లాడుతూ.. ప్రజలందరికీ అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహారం లోపం గుర్తించి, పౌష్టికార లోపాన్ని శాశ్వతంగా తొలగించాలన్నారు.వివిధ పోషకాహారాలు ఉన్న ఆహారాన్ని ప్రజలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నిరంతరం ఫాగింగ్ చేయాలని, మురుగు కాలువల శుభ్రత చేపట్టాలన్నారు. వర్షాకాలానికి ముందస్తు చర్యలు తీసుకొని పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. డిఆర్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలందరికీ పెన్షన్లు ,ఉపాధి హామీ, మహిళల సంరక్షణ, స్వయం సహాయక బృందాల పర్యవేక్షణ చేపట్టాలన్నారు. జిల్లా విద్యాధికారి విజయ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. పాఠ్యపుస్తకాల పంపిణీ, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, తరగతులు నిర్వహణను సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు.అనంతరం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జామా మసీద్ లో ఇఫ్తారు విందు..

**- హాజరైన మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సగౌడ్...**

మేకార్తి దినపత్రిక మార్చి 13 గంభీరావుపేట మండల రిపోర్టర్
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని జామా మస్జిద్లో శు క్రవారంరోజున మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సగౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును




ఏర్పాటు చేయడం జరిగింది. గత 35 సంవత్సరాలుగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నారు ఆ దేవుడి దయవల్ల అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జామా మసీద్ ఇమామ్ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ యాసీన్ రవుఫ్ పాషా మొహమ్మద్ నవీన్ అలీ మొహమ్మద్ మోయిజ్ ఖలీల్ రిజ్వాన్ ఖాన్ షైబాజ్ తబ్రేజ్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు

# సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ దోహదం : జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మేకార్తి దినపత్రిక
ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మెదక్ జనరల్ ఆసుపత్రి లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి , ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.ఈ



బాలికలందరికీ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమం కాలంలో ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బాలికల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్ ,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పు కోసం విద్య కీలకం

**- విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేత**
**- ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదవాలి జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్**

మేకార్తి దినపత్రిక
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా గురువారం జహీరాబాద్ శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్లో



విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. సమాజంలో మంచి మార్పు రావాలంటే విద్య కీలకమని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుతూ తన లక్ష్యాన్ని సాధించాలన్నారు.తమ జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి తమ పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, రమాదేవి , రేణుక, పూజా, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ రోజు కోతిరాంపూర్ లోని 39వ డివిజన్ బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కరీంనగర్ నగర మేయర్

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 13.



గౌరవనీయులు శ్రీ కొలగాని శ్రీనివాస్ మేయర్ డివిజన్ ప్రజలు పెద్దలు అన్న తమ్ముళ్లు అక్కచెల్లెలు మిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాధరంగా స్వాగతం పలికి వారికీ ధన్యవాదములు తెలుపుతు వారితో డివిజన్ లోని అతిపెద్ద సమస్య డంప్యార్డ్ గురించి మేయర్ గారికి చెప్పడం జరిగింది సానుకూలంగా స్పందించి తప్పకుండ మంచి వార్త వింటారని చెప్పడం జరిగింది వారికీ నా ప్రత్యేక ధన్యవాదములు.నాకు సహకరించిన పోచమ్మ వాడ ప్రజలు భగీరథ కాలనీ ప్రజలు కొంకటి కాలనీ పార్వతి నగర్ ప్రజలు వరసిద్ధి కాలనీ శ్రీరామ కాలనీ వరసిద్ధి వినాయక నగర్ ప్రజలు మహాదేవ కాలనీ ఐటీసీ యాదవ్ కాలనీ ప్రజలు శివాంజనేయ కాలనీ ప్రజలు పెద్దలు ప్రత్యేక్షంగా పరోక్షంగా నాకు సహకరించిన ప్రతిఒక్కరీకి పేరు పేరు నా ధన్యవాదములు తెలుపుతు ఈ 5ఏండ్లు మీకు నేను నావంతుగా సహాయసహకారాలు అందించేవిధంగా ఉంటానని ఆ భగవంతుణ్ణి మీకు సేవ చేసే శక్తిని ప్రసాదించాలని వేడుకుంటున్నాను ముక్యంగా రేండు రోజులనుండి నా వెన్నంటే ఉండే నా తమ్ముళ్లు మిత్రులకు ధన్యవాదములు మీ తమ్ముడు సేవకుడు మాసం గణేష్ బీజేపీ కార్పొరేటర్ 39వ డివిజన్.

